మురిసిన మువ్వన్నెల జెండా

సాక్షి నెట్‌వర్క్‌: చొప్పదండి, హుజూరాబాద్‌, మానకొండూర్‌ నియోజకవర్గాల్లో గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్‌ స్కూల్‌, కాలేజీ, కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భరతమాత, దేశ నాయకులు, సైనికులు, స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. స్కూళ్ల అభివృద్ధికి పాటుపడుతున్నవారిని ఘనంగా సన్మానించారు. తిమ్మాపూర్‌ మండలం మొగిలిపాలెంలో జాతీయ పతాకంతో ర్యాలీ తీశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ, అక్కడక్కడ వారికి ఉపయోగపడే వస్తువులు అందించారు. ఇల్లందకుంటలో ఎంపీడీవోకు బదులు ఎంపీపీ సరిగొమ్ముల పావని జెండా ఆవిష్కరణ చర్చనీయాంశమైంది. ఎంపీడీఓ జయశ్రీ సెలవుపై వెళ్లగా ఎంపీవో వెంకటేశ్వర్లు ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు. రిపబ్లిక్‌ డే వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


రామడుగు: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్‌ రాజ్‌కుమార్‌


జమ్మికుంట: పోలీస్‌ స్టేషన్‌ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ రామచందర్‌రావు


హుజూరాబాద్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ సంఘ బాధ్యులు


హుజూరాబాద్‌రూరల్‌: తుమ్మనపల్లి గ్రామంలోని పాఠశాలలో అలరించిన విద్యార్థుల వేషధారణ


రామడుగు: గోపాల్‌రావుపేటలోని పాఠశాలలో..


తిమ్మాపూర్‌: మొగిలిపాలెంలో 50 మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ


గన్నేరువరం పోలీస్‌స్టేషన్‌ ఆవరణలో జెండా వందనం చేస్తున్న ఎస్సై సురేందర్‌, సిబ్బంది, విద్యార్థులు


మానకొండూర్‌రూరల్‌: సైనిక దుస్తుల్లో పోచంపల్లి మోడల్‌స్కూల్‌ విద్యార్థులు

క్లుప్తంగా

ఎమ్మెల్సీ పరామర్శ


పాడె మోస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌ : పట్టణంలోని మంగలివాడకు చెందిన దివగంత సీనియర్‌ ఆర్‌ఎంపీ రంగయ్య కుమారుడు క్రికెటర్‌ బండారి లవన్‌ గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌ రెడ్డి పరామర్శించి మృతదేహానికి నివాళుల్పించారు. అనంతరం పాడెను మోశారు. వెంట ఎస్సీ కార్పొరేషన్‌ చైర్మన్‌ బండ శ్రీనివాస్‌,బీఆర్‌ఎస్‌ నాయకులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి నగదు, నిత్యావసరాలు

శంకరపట్నం: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన కేశవపట్నం గ్రామానికి చెందిన గుర్రం కనుకమ్మ కుటుంబానికి యువకులు ఆర్థిక సాయం అందించారు. మృతురాలి కూతురు శ్రీలత పాఠశాల స్నేహితులు జహంగీర్‌, సంపత్‌, శేఖర్‌, శ్రీనివాస్‌, రమేశ్‌, ఐలయ్య, రాజు ఐదువేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు.

ముగ్గుల పోటీలు


బహుమతులు ప్రదానం చేస్తున్న జెడ్పీటీసీ

తిమ్మాపూర్‌: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం జెడ్పీటీసీ ఇనుకొండ శైలజ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విలేజ్‌ ఆక్టివిటీస్‌లో భాగంగా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ ఇనుకొండ జితేందర్‌ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరుణ్‌ వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి’

చొప్పదండి: జగిత్యాల మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ భోగ శ్రావణి రాజీనామాకు కారణమైన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని చొప్పదండి పద్మశాలీ జాగృతి సభ్యులు డిమాండ్‌ చేశారు. గురువారం మాట్లాడుతూ... మహిళ అని చూడకుండా మూడేళ్లుగా ఆధిపత్యం ప్రదర్శించి మానసిక క్షోభకు గురిచేయడాన్ని ఖండించారు. సమావేశంలో సిరిపురం భాస్కర్‌, కొక్కుల రామ్మోహన్‌, సిరిపురం శ్రీనివాస్‌, చెట్‌పల్లి కిషన్‌, మారంపల్లి నాగభూషణం, శివశంకర్‌, కనుకయ్య, గంగయ్య, శ్రీనివాస్‌, రవికుమార్‌, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌


బీమా ప్రొసీడింగ్‌ పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే

గంగాధర: రాష్ట్ర ప్రభుత్వం రైతుబీమా పథకం ప్రవేశపెట్టి మృతి చెందిన రైతు కుటుంబాలకు అండగా నిలుస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ అన్నారు. మండలంలోని ఓద్యారాం గ్రామానికి చెందిన బొడ్డు వెంకటయ్య, పండుగ భాగలక్ష్మీ మృతి చెందగ వారి కుటుంబ సభ్యులకు గురువారం ఐదు లక్షల రైతుబీమా ప్రొసీడింగ్‌ పత్రాలను ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ నాయకుల ర్యాలీ


హుజూరాబాద్‌లో హాథ్‌ సే హాథ్‌ జోడో ర్యాలీ

హుజూరాబాద్‌: పట్టణంలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో గురువారం హాథ్‌ సే హాథ్‌ జోడో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కాంగ్రెస్‌ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఇల్లందకుంట: దేశ సమైక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌ జోడోయాత్రకు కొనసాగింపుగా హాథ్‌ సే హాథ్‌ జోడో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని ఏఐసీసీ, పీసీసీ, హుజూరాబాద్‌ నియోజకవర్గ ఇంచార్జి బల్మూరు వెంకట్‌ ఆదేశాల మేరకు నాయకులు ఇంటింటికి తిరిగారు. జోడో యాత్ర ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాహుల్‌గాంధీ సందేశం చేరవేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సమస్యలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

జమ్మికుంట: మున్సిపల్‌ పరిధి కొత్తపల్లిలో హాథ్‌ సే హాథ్‌ జోడో పోస్టర్‌ ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ వి జయానికి ప్రజలు కలిసి రావాలని పిలుపు నిచ్చారు.

గెలుపు కోసం కృషి చేయాలి


పార్టీ కార్యాలయం ప్రారంభించిన కృష్ణారెడ్డి

గంగాధర: మండలంలోని మధురానగర్‌లో చొప్పదండి నియోజకవర్గ బీజేపీ కార్యాలయాన్ని నియోజకవర్గ కన్వీనర్‌ పెరుక శ్రావణ్‌కుమార్‌ ఏర్పాటు చేయగా గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్‌ పార్లమెంట్‌ నియోజక వర్గ కన్వీనర్‌ బోయినపల్లి ప్రవీణ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌, కోశాధికారి వైద్య రామానుజన్‌, నాయకులు లింగంపల్లి శంకర్‌, తూము నారాయణ,జాడి బాల్‌రెడ్డి, ఆశోక్‌, రవీందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి,రేండ్ల శ్రీనివాస్‌,ప్రశాంత్‌, తదితరులు పాల్గొన్నారు.

‘అనుచిత వ్యాఖ్యలు చేయొద్దు’


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్‌: గవర్నర్‌ తమిళిసై, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం సరికాదని, విమర్శలు చేస్తే సహించామన్నారు. ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రావు, ఉపాధ్యక్షులు వాసు, తిప్పబత్తిని రాజు,అధికార ప్రతినిధి రవీందర్‌గౌడ్‌, మహిళా మోర్చా అధ్యక్షురాలు చంద్రిక, సారయ్య, సుమన్‌, వేణు, విజయ్‌, కొయ్యాడ రాజేష్‌, బాబర్‌, రిత్విక్‌, గడ్డం సమ్మయ్య, కుసుమ సమ్మయ్య, వెంకట్‌, పవన్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినికి ఆర్థిక సాయం

జమ్మికుంట: మున్సిపల్‌ పరిధిలోని ధర్మారం రెండో వార్డు కౌన్సిలర్‌ మారపల్లి భిక్షపతి అదేవార్డుకు చెందిన రావుల రవి కూతురు శరణ్య చదువు కోసం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఐదువేల ఆర్థికసాయం అందించారు. నిరుపేద కుటుంబం, ఆపై ఆర్థిక ఇబ్బందులతో శరణ్య ఇంటర్‌ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. చదువులో ప్రతిభ చూపుతుందని ఆర్థికసాయం చేశానని, రాబోయే రోజుల్లో శరణ్య ఉన్నత చదువులకు అయ్యే ఖర్చు బాధ్యత తీసుకుంటానని తెలిపారు. అనంతరం కౌన్సిలర్‌ భిక్షపతిని ను వార్డు ప్రజలు అభినందించారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళాల సేకరణ

రామడుగు: మండలంలోని వన్నారం గ్రామంలో అంబేడ్కర్‌ విగ్రహం ఏర్పాటుకు గురువారం విరాళాలు సేకరించారు. జవ్వాజీ నరేష్‌,జూపాక రమేష్‌ల జ్ఞాపకార్థం చిన్న అంజయ్య రూ. పదివేలు, జవ్వాజీ ప్రకాశ్‌ రూ. పదివేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జవ్వాజీ హరీశ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత


ఎల్‌వోసీ అందిస్తున్న గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌

జమ్మికుంట: మండలంలోని నగురం గ్రామానికి చెందిన కవ్వంపల్లి రాజేశ్వరి అనారోగ్యంతో బాధపడుతోంది. చికిత్స కోసం హుజూరాబాద్‌ నియోజకవర్గ బీఆర్‌ఎస్‌ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్‌ యాదవ్‌ బాధిత కుటుంబ సభ్యులకు గురువారం ఎల్‌వోసీ అందజేశారు. మెరుగైన చికిత్సకు ప్రభుత్వం రూ. 90 వేల ఎల్‌వోసీ మంజూరు చేసిందని శ్రీనివాస్‌ తెలిపారు.

‘ఉనికి కోసమే ఆరోపణలు’


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

శంకరపట్నం: రాజకీయ ఉనికి కోసమే డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపణలు చేస్తున్నారని బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు మహిపాల్‌ ఆరోపించారు. కేశవపట్నంలో గురువారం వైస్‌ఎంపీపీ రమేశ్‌, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సంజీవరెడ్డితో కలిసి మాట్లాడారు. జెడ్పీటీసీ పుట్టిన రోజు వేడుకల్లో యువనాయకులు ఖడ్గం బహూకరించారని, కాంగ్రెస్‌ నాయకుడి కారు అద్దాలు ధ్వంసం కావడానికి బీఆర్‌ఎస్‌తో సంబంధం లేదని, రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ చిల్లర విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు వస్తున్న ఆదరణ చూసి తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని, పద్ధతి మార్చుకోకుంటే కార్యకర్తలకు శిక్షణ ఇస్తామన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం


వివేకావర్ధిని పాఠశాలలో చండీ హోమం


తిమ్మాపూర్‌: పూజల్లో విజయసాగర్‌రావు దంపతులు

జమ్మికుంట: పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో తల్లిదండ్రులు గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్‌ మునిపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్‌ వరుణ్‌రెడ్డి, విశ్వానాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు లావణ్య, మమత, మాధవి, గౌరి, స్వప్న, రాధిక, రాజేశ్వరి,శారద, కిరణ్‌ ,శివ కుమార్‌, శ్రీకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్‌: పట్టణ శివారులోని పాటి మీద ఆంజనేయస్వామి, సరస్వతీమాత దేవాలయంలోసామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల సమక్షంలో తల్లిదండ్రులు పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి చిన్నారులను ఆశీర్వదించారు. పట్టణంలోని శ్రీ వివేకావర్ధిని పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల సంక్షేమం కోసం సరస్వతి చండీ హోమం నిర్వహించారు. భద్రకాళీ దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్‌ మాడిశెట్టి ప్రసాద్‌ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌: మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్‌ కళాశాల ఆవరణలోని సరస్వతీ ఆలయంలో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. కళాశాల చైర్మన్‌ జువ్వాడి విజయ సాగర్‌రావు దంపతులు పూజలు చేశారు. ఫలపంచామృతాలను నైవేద్యంగా సమర్పించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమస్త మానవాళికి మంచి జరగాలని వేడుకున్నట్లు చైర్మన్‌ తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులుతోపాటు మండల కేంద్రానికి చెందిన పలువురు అమ్మవారిని దర్శించుకున్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.


జమ్మికుంటలో చిన్నారులకు అక్షరాభ్యాసం


హుజూరాబాద్‌ పట్టణ శివారులోని ఆలయంలో..

- **వెల్‌కం సార్‌**

సప్తగిరికాలనీ: కరీంనగర్‌ సీపీగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బారాయుడును గురువారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్‌ సంఘం బాధ్యులతో పాటు పలు క్రీడా సంఘాల బాధ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటి నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజలో యువజన సంఘాల నాయకులు

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్‌ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఇంటి నిర్మాణం(రేకుల షెడ్డు)కు భూమిపూజ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన కొర్వి అజయ్‌కుమార్‌సంధ్య కొన్నేళ్లుగా పూరి గుడిసెలో నివసిస్తున్నారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం డబుల్‌ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, ముస్కు ఉపేందర్‌రెడ్డి, మార్గం మల్లేశం, చింతల శ్రీధర్‌రెడ్డి, కొమ్మెర రవీందర్‌రెడ్డి, తిప్పర్తి పరిపూర్ణచారి, కాంతాల మధుకర్‌రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, అంజి, కాంతాల రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.